

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన హోంమంత్రి మహమూద్ అలీ, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, కలెక్టర్ అనురాగ్ జయంతి



# నిరుపేదలకు గూడు.. అర్హులందరికీ గృహలక్ష్మి

- సిరిసిల్లలో పండుగలా పట్టాల పంపిణీ • మంత్రి కేటీఆర్ చేతులమీదుగా వేడుక

సిరిసిల్ల కలెక్టరేట్ ఆవరణ కోలహలంగా మారింది. ఇండ్లు లేనివారికి సకల వసతులతో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు, స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీతో మంగళవారం మధ్యాహ్నం పండుగ వాతావరణం నెలకొన్నది. రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్, హోంమంత్రి చేతులమీదుగా వేడుకగా జరుగగా, లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తమైంది

**- సిరిసిల్ల/సిరిసిల్ల రూరల్/సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 3**



కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో డబుల్ బెడ్రూం ఇల్లు లబ్ధిదారురాలికి పట్టా అందిస్తున్న మంత్రి కేటీఆర్, హోం మంత్రి మహమూద్ అలీ, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ అరుణ



ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు



యువతకు స్పోర్ట్స్ కిట్‌ను అందజేస్తున్న మంత్రి కేటీఆర్, హోంమంత్రి మహమద్ అలీ, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ



సిరిసిల్ల మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంత్రి కేటీఆర్‌ను కలిసిన సభ్యులు

# కాంగ్రెస్, బీజేపీలది అధికార యావ

- ఎన్నికలచ్చినప్పడే ప్రజల్లో కనిపిస్తరు • వాళ్లను నమ్మితే మోసపోతం
- బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి • మంత్రి గంగుల కమలాకర్

కార్పొరేషన్, అక్టోబర్ 3: 'కాంగ్రెస్, బీజేపీలకు అధికారయావ తప్ప, ప్రజా సేవపై శ్రద్ధ లేదు. బీఆర్ఎస్ సర్కారు అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలుపుతుంటే, ప్రగతిబాటలో పయనిస్తుంటే ఆ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నరు. అసత్య ప్రచారం చేస్తున్నరు. వారి మాటలు నమ్మితే మోసపోవడం ఖాయం. ఆ రెండు పార్టీల నాయకులు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే స్థానికంగా కనిపిస్తరు. వారితో జాగ్రత్తగా ఉండాలని' మంత్రి గంగుల కమలాకర్ ప్రజలకు సూచించారు. ఎన్నికల్లో పోటీచేసేందుకు ప్రతిపక్ష పార్టీల నుంచి పుస్తెలు కాజేసే వారు, భూ కబ్జాకోరులు, 50కి పైగా కేసులున్నవారు వస్తున్నారని, వారిని నమ్మితే తెలంగాణను అధోగతి పాలవుతుందని హెచ్చరించారు. మంగళవారం కరీంనగరంలోని 3వ డివిజన్‌లోని కిసాన్‌నగర్‌లో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ, పైపులైన్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం స్థానిక నాకాచౌరస్తాలో రూ.8.48 కోట్లతో నగరంలోని 7.670 కిలోమీటర్ల ప్రధాన రహదారుల మరమ్మతులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకులను నమ్మి అధికారం కట్టబెడితే తెలంగాణ సంపదను దోచుకుని మళ్లీ గుడ్డిదీపం చేసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరి పాలనలో కరీంనగర్ అభివృద్ధి చెందిందో..? ఇంకా అభివృద్ధి చెందుతుందో..? ఆలోచించుకోవాలని సూచించారు. నగరంలోని రోడ్లన్నీ తళతళలాడన్నదే తన ధ్యేయమని, ప్రయాణం సాఫీగా సాగాలన్నదే తన అభిమతమన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, నిధుల కొరత లేదని, ఎన్ని కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ప్రతి దళిత బిడ్డకు దళితబంధు అందిస్తామని హామీ ఇచ్చారు. గత పాలకులు కిసాన్‌నగర్‌ను చిన్నచూపు చూశారని, ఇక్కడ ఏరోడ్డు చూసినా గుంతలమయంగా, తాగునీటికి ఇబ్బందులు పడ్డ రోజులు ఉండేవన్నారు. కానీ స్వయం పాలనలో కిసాన్‌నగర్ రూపురేఖలు మార్చామని, టవర్‌సర్కిల్ నుంచి కిసాన్‌నగర్ మీదుగా రైల్వే స్టేషన్ దాకా సుందరమైన రోడ్డును నిర్మించామన్నారు. ఎక్కడైనా రోడ్లు కావాలని అడిగితే మూడు రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అభివృద్ధి కొనసాగాలంటే సీఎం కేసీఆర్ పాలన కొనసాగాలన్నారు. బీఆర్ఎస్ రిమోట్ తెలంగాణ ప్రజలైతే, కాంగ్రెస్, బీజేపీల రిమోట్ ఢిల్లీ పాలకుల చేతిలో ఉంటుందన్నారు. మనం తప్పుచేస్తే మన భవిష్యత్ తరాల నోట్లో మన్ను కొట్టినట్టు అవుతుందన్నారు. ఇది ఎన్నికల సమయమని, కాంగ్రెస్ నుంచి కొత్త ముఖాలు వస్తున్నాయని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే నగరంలో 240 కిలోమీటర్ల సీసీ, బీటీ రోడ్లను నిర్మించామన్నారు.147 కిలోమీటర్ల రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం రూ.133 కోట్ల సీఎం హామీ నిధులతో నగరంలోని ఏ డివిజన్‌లో చూసినా అభివృద్ధి పరుగులు పెడుతున్నదని తెలిపారు. నెలరోజుల్లో ఈ పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. ఇక్కడ మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, ఎడ్ల సరిత, గుగ్గిల్ల జయశ్రీ, నాంపెల్లి శ్రీనివాస్, నాయకులు పెండ్యాల మహేష్‌కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ షమీ, ఆరె రవి, శ్రీధర్, సతీశ్ ఉన్నారు.



కిసాన్‌నగర్‌లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న మంత్రి గంగుల, మేయర్ సునీల్‌రావు